## దేశ సమగ్రతకు కృషి చేసిన వ్యక్తి వల్లభాయ్‌పటేల్



కలెక్టరేట్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా అధికారులు, సిబ్బంది

**మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 31:** సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక మత్యం, సమగ్రతకు కృషి చేసిన వ్యక్తి అని జిల్లా రెవెన్యూ అధికారి హరి ప్రియ అన్నారు.రాష్ట్రీయ ఏక్తాదివస్‌ను పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్య క్రమంలో ఏఓ రాంమోహన్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళి



మేడ్చల్‌లోని వల్లభాయ్‌పటేల్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

**మేడ్చల్, అక్టోబర్ 31:** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని మంగళ వారం మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డులోని అర్చన కాలనీలో నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసిఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అర్చన కాలనీ సేవా సమితి అసో సియేషన్ అధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణ రెడ్డి, మురళిగౌడ్, బీజేపీ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఆంజనే యులు, నాయకులు సత్యనారాయణరెడ్డి, సురేందర్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వంశీ, ప్రేమ్‌దాస్, హరిబాబురెడ్డి, అర్జున్, రాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.



**శామీర్‌పేట, అక్టోబర్ 31:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట(శామీర్‌పేట)లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివాస్(నేషనల్ యూనిటీ డే) నిర్వ హించి పరిశుభ్రత, సమైక్యతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ డాక్టర ఇష్రత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ స్రవంతి, వలంటీర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మేడ్చల్ డిపోలో ప్రగతి చక్రం పురస్కారాలు

**మేడ్చల్, అక్టోబర్ 31:**మేడ్చల్ ఆర్టీసీ డిపోలో మంగళవారం ప్రగతి చక్రం పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఏ సుధాకర్ మాట్లాడుతూ ఆర్టీసీ అభ్యున్నతికి కష్టపడి పని చేస్తున్న సిబ్బందికి గుర్తింపు ఉంటుందన్నారు. అత్యధిక ఇన్సెంటివ్ సాధించిన కండక్టర్లకు, అత్యధిక ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లకు డిపోలో ప్రగతి చక్రం పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జి.రామారావు, అసిస్టెంట్ ఇంజనీరు ఎం.జగదీశ్, డీఎం ఆఫీస్ సూపరింటెండెంట్ టి.సత్యనారాయణ, డిపో సిబ్బంది పాల్గొన్నారు.



ప్రగతి చక్రం పురస్కారాలు అందజేస్తున్న డిపో మేనేజర్ ఏ.సుధాకర్.

# కాంగ్రెస్ గ్యారంటీలను ప్రజలు నమ్మరు..

**ఆత్మీయసమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్..**

దుండిగల్,అక్టోబర్31: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీ పథకాలను రాష్ట్ర ప్రజలు నమ్మేస్థితిలో ప్రజలు లేరని ప్రభు త్వవిప్,ఉమ్మడిరంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి శంభీపూ ర్‌రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధి,షాపూ ర్‌నగర్‌లోని ఎంజేఎస్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం నిర్వ హించిన డివిజన్ ప్రజాఆశీర్వాదసభకు వారు ముఖ్యఅతిథు లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. 70ఏండ్లుగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఈ ఎన్నికల్లో ఒక్కసారి తమకు అవకాశం కల్పించాలంటూ కల్ల బొల్లి కబుర్లుచెబుతూ ప్రజలను మాయమాటలతో బురిడి కొట్టించే ప్రయత్నం చేస్తున్నార న్నారు.ఈ రెండుపార్టీలు తెలంగాణకు ఏం చేశారని ఓట్లకోసం వస్తున్నారని ప్రశ్నిం చారు. కాని సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన ఈ తొమ్మిది ఏండ్ల కాలంలో తన మేథాశక్తిని ఉపయోగించి డెబ్బై ఏండ్లల్లో జరుగని అభివృద్ధిని చేసి చూపించారని స్పష్టం చేశారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టేం దుకు సిద్దంగా ఉన్నారన్నారు.బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివ రించి బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ,బీఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్దిక్, యువ జన విభాగం అధ్యక్షులు దోడ్ల శ్రీను, నాయ కులు డా.హుస్సేన్, ఫిరోజ్, మధు, అమీర్ ఖాన్‌తో పాటు పెద్దసంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్‌లను సత్కరిస్తున్న కార్యకర్తలు



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మహిళలు



అలియాబాద్ గ్రామంలోని నడింగడ్డ శ్రీ ప్రసన్నా ఆంజనేయ స్వామి విగ్రహా ఆవిష్కరణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛణలు, భక్తుల ప్రత్యేక పూజలతో మంగళవారం కన్నులపండగగా జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామ్మోహన్‌రావు, రవీందర్‌రెడ్డి, ఇప్ప బ్రహ్మానందరెడ్డి, అనిల్‌వర్మ, ఎంపీటీసీ సగ్గ శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

–శామీర్‌పేట, అక్టోబర్ 31

## వేర్వేరు కారణాలతో మహిళల ఆత్మహత్య

జీడిమెట్ల, అక్టోబరు 31: మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరి ధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ నాయుడు తెలి పిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా బలిజపేట మండలం, పెదపంకి గ్రామానికి చెందిన సింహాచలం నాయుడు కుటుంబం బతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి రంగారెడ్డినగర్ డివిజన్ విజయనగర్ కాలనీలో నివాసముంటోంది. తన కుమార్తె భాగ్యలక్ష్మి(23)ని రమేశ్ అనే వ్యక్తితో వివాహం చేయగా ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇటీవల భార్యాభర్తల మధ్య విబేధా లు రావడంతో భాగ్యలక్ష్మి విజయనగర్ కాల నీలో ఉండే తల్లిదండ్రుల వద్దకు వచ్చి ఉం టోంది. కాగా గత మూడు నెలలుగా ఆమె అనారోగ్య సమస్యలతో బాధ పడుతోంది. మంగళవారం తల్లిదండ్రులు డ్యూటీకి వెళ్లగా ఇద్దరు పిల్లలు స్కూల్‌కు వెళ్లారు. ఇంట్లో ఒంట రిగా ఉన్న భాగ్యలక్ష్మి ఉరి వేసుకుని ఆత్మహ త్యకు పాల్పడింది. మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### అనుమానాస్పద స్థితిలో..

అనుమానాస్పద స్థితిలో ఓ గృహిణి ఆత్మహ త్యకు పాల్పడిన ఘ టన జీడిమెట్ల పోలీస్‌స్టే షన్ పరిధిలో చోటు చేసుకుంది.. ఎస్ఐ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బు ల్లాపూర్‌కు చెందిన వీరయ్య, ఎం.లక్ష్మి(42)లు భార్యాభర్తలు. వీరి కుమారుడు (23) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో విద్యనభ్యసిస్తున్నాడు. కాగా లక్ష్మి కుత్బుల్లాపూర్ ప్రధాన రోడ్డులో కర్రీ పాయింట్ నడుపుతోంది. మంగళవారం మధ్యాహ్నం భర్త బయటకు వెళ్లగా ఒంటరిగా ఉన్న లక్ష్మి గడియ పెట్టుకుంది. కొద్ది సేపటికి ఇంటికి వచ్చిన భర్త తలుపులు తట్టగా ఎంతకీ తీయలేదు. దీంతో వీరయ్య తలుపులు బద్దల కొట్టి లోనికి వెళ్లి చూడగా భార్య సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని వేలాడుతూ కని పించింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహానికి శవపంచనామా నిర్వహించి పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తర లించారు. మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యక్తి అదృశ్యం



పున్నంరాజు (ఫైల్)

**పీర్జాదిగూడ, అక్టోబర్ 31:** వ్యక్తి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. ...బోడుప్పల్ మారుతీనగర్ కాలనీకు చెందిన సిరికొండ పున్నంరాజు (51) నగరంలోని బోరబండలో ఓ ప్రైవేటు కంపె నీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తు న్నాడు. ఈనెల13వ తేదీన ఉదయం రోజూ మాదిరిగా డ్యూటీకి వెళ్తున్నాని ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు.

దీంతో కుటుంబసభ్యులు ఆయన ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేదు. దీంతో మంగళ వారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి



ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు

దుండిగల్,అక్టోబర్31: ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వవిప్,ఉమ్మడిరంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజు అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు,బీఆర్ఎస్ పార్టీ నేతలు,పలువురు కార్యకర్తలు,సంక్షేమసంఘాల నేతలు ఆదివారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించా లంటూ ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆయన ప్రజా సమ స్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన



ఓటు హక్కు వినియోగంపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న జిల్లా స్వీప్ అధికారి లత

దుండిగల్,అక్టోబర్31: ఓటు హక్కును పొందిన ప్రతిఒక్కరు దానిని ఎలా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై మంగళవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డీ.పోచంపల్లి, గండిమైసమ్మ చౌరస్తా, బస్టాప్, విశాల్‌మార్ట్‌ల వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా తమపేరును నమోదు చేసుకోవా లన్నారు. అదేవిధంగా ఓటు హక్కు పొందిన ప్రతిఒక్కరు దానిని విని యోగించుకోవాలన్నారు. తద్వార మంచి ప్రజాప్రతినిధులను ప్రభు త్వాన్ని ఎన్నుకునే అవకాశం ఓటర్లకు రాజ్యాంగం కల్పించిన ఒక చక్కని అవకాశమన్నారు. అనంతరం ఆయా ప్రాంతాలలోని మహిళలు, ఓట ర్లచే ఓటుహక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా స్వీప్ అధికారి(ఏపీఎం) లత, డీపీఎం సురేశ్, దుండిగల్ మున్సి పల్ కమిషనర్ సత్యనారాయణరావు, గండిమైసమ్మ–దుండిగల్ మండలం తాసీల్దార్ సుచరిత తదితరులు పాల్గొన్నారు.